# “నేను గ్రుడ్డివాడనైయుండి ఇప్పుడు చూచుచున్నాను”

## యోహాను 9, పరిశీలన

యోహాను 9, సువార్త రచనలో స్పష్టంగా కన్పించే పాత్రలలో ఒకదాన్ని మనం చదువుదాం: అది గ్రుడ్డివాడై పుట్టి ప్రభువుచే బాగుచేయబడిన వాని గాథ. యోహాను ప్రత్యేకించి దాఖలు చేసిన ఏడు “సూచక” క్రియలలో యిది ఆరవది.[1] ఈ ఏడులో ప్రతిదీ ప్రత్యేకమైనదే. యోహాను వీటిని “సూచక” క్రియలని ఎందుకు పిలిచాడంటే – వీటిలో ప్రతి ఒక్కటి క్రీస్తు దేవత్వమును వివరిస్తుంది (యోహాను 20:30, 31). పైగా, కొన్ని సత్యాలను అవి సహజంగానే ఉదహరించాయి. ఈ అద్భుతమైన సంఘటన విషయంలో కూడా అదే సత్యం. క్రీస్తు “లోకమునకు వెలుగైయున్నాడు” అనే దానికి ఈ (కేసు) సంఘటన ప్రత్యక్ష ప్రమాణముతో కూడిన ఉపమానమైయుంది (యోహాను 9:5).

ఈ కథను చదివితే ఒక గుడ్డివాడు భౌతికంగానూ, ఆత్మగతంగానూ కూడా గుడ్డితనం నుంచి వెలుగులోకి ఎలా వెళ్ళాడో తెలుసుకుంటాం. అతడు చీకటినుంచి ప్రకాశంలోకి ఎలా వెళ్ళగలిగాడో కూడా చూడగలం.

## గుడ్డివాడు (1-38 వచనాలు)

అధ్యాయం యిలా ఆరంభమౌతుంది: “ఆయన [కీస్తు] మార్గమున పోవుచుండగా,[2] పుట్టు గుడ్డియైన యొక మనుష్యుడు కనబడెను” (1 వ.). అతడు భిక్షగాడని 8వ వచనం సూచిస్తుంది. గుడ్డివాళ్ళల్లో ఎక్కువమంది భిక్షమెత్తుకుని బతుకుతుంటారు (మార్కు 10:46 చూడు).

### చిక్కు ప్రశ్నను పరిష్కరించాలి (2–4 వచనాలు)

అపొస్తలులు ఆ యువకుని చూచినప్పుడు, పరిష్కరించడానికి వారు ఆయన ఎదుట ఒక చిక్కు ప్రశ్నను ఉంచారు. “పాపం లేకుండ మరణం లేదని, అక్రమం లేకుండ శ్రమ లేదని” పండితులైన బోధకులు బోధింపగా వారు తమ చిన్ననాటనుండి విన్నారు.[3] ఈ సంఘటన వారిని దిగ్భ్రమపరచింది. ఎందుకంటె ఆ యువకుడు పుట్టుకతోనే గుడ్డివాడై యున్నాడు. “ఆయన శిష్యులు – బోధకుడా,[4] వీడు గ్రుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపము చేసెను? వీడా, వీని కన్నవారా? అని” అడిగారు (2 వ.) . వాడు గుడ్డివాడై పుట్టినట్టు వారికి ఎలా తెలుసు? ప్రభువైన యేసు వారికి ఆ సంగతి చెప్పియుండవచ్చు. లేక ప్రభువు వానితో మాట్లాడుట వారు వినియుండవచ్చు. లేదా ఆ సమీపమున ఉన్న

ఎవరైనా ఆ సంగతి తెలుపవచ్చు.

ప్రశ్నలో కొంత భాగము అర్థరహితంగా ఉండవచ్చు. తాను పాపము చేసినందుకు అతడు గుడ్డివాడై పుట్టెనా? తాను పుట్టక మునుపు అతడెలా పాపం చేయగలడు?[5] తన తల్లిదండ్రులు పాపము చేసినందున అతడు గుడ్డివాడైపుట్టెనా? అనేది తీర్పుతో కూడిన ప్రశ్నయైయుంటుంది. ఇది రెండవ భాగం. కొన్నిపాపాలు గర్భంలో ఉన్న పిండానికి హాని కలిగించవచ్చు.[6] అయినా అతని తల్లిదండ్రులు పాపంలో పడ్డారని ఊహించడానికి ప్రభువు శిష్యులకు ఆధారం లేదు.

"వీడైనను వీని కన్నవారైనను[7] పాపము చేయలేదు ..." అని ప్రభువు జవాబిచ్చాడు (3ఎ వ.). పాపము ఎల్లప్పుడు బాధలు కలిగిస్తుంది గాని అన్ని బాధలు పాప ఫలితం కాదు.[8] "దేవుని క్రియలు వీనియందు ప్రత్యక్షపరచ బడుటకే వీడు గుడ్డివాడుగా పుట్టెను" అని క్రీస్తు బదులిచ్చారు (3బి వ.). తన కుమారుడు వచ్చి అద్భుతము చేయునట్టుగా దేవుడు వానిని గుడ్డివానిగా పుట్టించెనని దాని అర్థం కాదు. కాని, ప్రతి కష్టంలోను గుప్తం చేయబడిన అవకాశాలున్నాయని క్రీస్తు నొక్కి చెప్పారు: దేవుని కృపా కనికరములు వ్యక్తపరచే అవకాశాలు, యితరులకు సహాయము చేసే అవకాశాలు, విశ్వాసంలోని బలమును వ్యక్తపరచే అవకాశాలు, తండ్రికి సన్నిహితంగా ఎదిగే అవకాశాలు.[9] మన దారిలో కష్టాలు వచ్చినప్పుడు "దీనిని పొందుటకు చేసిందేమిటి?" అని మనం కొన్నిసార్లు అడుగుతాం. దానికి జవాబు "ఏమీ లేకపోవచ్చు." "దేవుని క్రియలు ప్రత్యక్షమయ్యేలా ఈ పరిస్థితిని నేను ఎలా సద్వినియోగం చేసికొనగలను?" అని మనం అడుగవలసి యుంటుంది.

ప్రభువు యిలా అన్నారు: "పగలున్నంతవరకు నన్ను పంపినవాని క్రియలు మనము చేయుచుండవలెను; రాత్రివచ్చుచున్నది, అప్పుడెవడును పనిచేయలేడు" (4 వ.). దేవుని క్రియలు చేయడానికి ఆ భిక్షగాడు తక్షణ అవకాశమైనట్లు శిష్యులు చూడవలసియుంది. మరణమను "రాత్రి" క్రీస్తునకు త్వరగా సమీపిస్తుంది; అది మనలో ప్రతి ఒక్కరికిని వస్తూనేయుంది.[10] చేయగలిగినప్పుడే మనం ప్రయాసపడాలి.

## స్వస్థత పొందవలసినవాడు (5–7, 14 వచనాలు)

క్రీస్తు యిలా అన్నారు, "నేను ఈ లోకములో ఉన్నప్పుడు లోకమునకు వెలుగును" (5 వ.). వేరు విధంగా చెప్పాలంటే, "నేను ఈ లోకములో ఎంత కాలము కొనసాగుతానో, ఈ గుడ్డి భిక్షకునితోపాటు," – మనుష్యులకు వెలుగును యిచ్చుటలో నేను ఏ అవకాశాన్ని అలక్ష్యంచేయను. దైవ తత్వశాస్త్ర సంబంధమైన చిక్కు ప్రశ్నగా అపొస్తలులు ఆ మనిషిని చూచారు. కాని ఇబ్బందిలో ఉండి సహాయము పొందవలసిన వ్యక్తిగా ప్రభువు ఆ మనిషిని చూచారు. కొద్ది సేపటికి ముందుగా ప్రభువైన యేసు యిలా అన్నారు: "– నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగియుండును" (8:12). ఆ ప్రతిపాదన నిజనిర్ధారణ చేయడానికి ప్రభువుముందుకు సాగుతున్నారు.

"ఆయన ... నేలమీద ఉమ్మివేసి, ఉమ్మితో బురదచేసి, వాని కన్నులమీద ఆ బురదపూసి ..." (6 వ.). ఈ విధానాన్ని క్రీస్తు ప్రభువు ఎందుకు ఉపయోగించారోనని వ్యాఖ్యాతలు అనేక ఊహలను చేసారు, అయితే మనకు తెలియదు[11] దానికి ఉత్తమమైన జవాబు: "ఆయన అలా చేయగోరారు" అనేదే. తన కన్నులపై బురదయున్న మనిషితో, "–నీవు సిలోయము కోనేటికి వెళ్లి అందులో కడుగుకొనుమని చెప్పెను" (7ఎ వ.).[12] మనము పర్ణశాల పండుగను గూర్చి చదివినప్పుడు, ఆ వైదిక కర్మకు కావలసిన నీళ్లు సిలోయము కోనేటి నుండి వచ్చినవి అని అనుకున్నాం.[13] ఆ కోనేరు పట్టణానికి దక్షిణ భాగంలో ఉంది.[14] అది యెరూషలేమునకు గుర్తింపు చిహ్నంగా ఉంది. ప్రాచీన ప్రపంచానికి చెందిన గొప్ప ఇంజనీరింగ్ ప్రయాసల ప్రతిఫలమైయుంది. పట్టణపు గవినికి వెలుపట నున్న నీటి ఊటను లోపలికి తీసికొని వెళ్లడానికి బండలోనుండి సొరంగం తొలిపించారు: రాజైన హిజ్కియా ఈ పనిని చేయించాడు (2 దినవృ. 32:2–4; యెషయా 22:9–11; 2 రాజులు 20:20లను చూడు). ఆ కోనేటిని "పంపబడిన" అని పిలిచారు (యోహాను 9:7) ఎందుకంటే, నీరు సొరంగం గుండా పంపబడింది.

గుడ్డివాని వైపు మన దృష్టి మరల్చే సమయం వచ్చింది. మిగిలిన కథలో ఎక్కువ భాగం అతని మీద కేంద్రీకరింపబడియుంది. అతని స్థలంలో నిన్ను నీవు నిలుపుకో. అతడు లేనట్టే భావించి, శిష్యుల మధ్య వాని గూర్చిన చర్చను విని అతడు ఎలా ఆలోచిస్తున్నాడో? యేసు మాట్లాడినప్పుడు, తన కన్నుల మీద బురద పూస్తున్నప్పుడు, "సిలోయము కోనేటికి వెళ్లి కడుగుకొనుమని ఆయన చెప్పినప్పుడు, అతడు ఎలాటి ఉద్వేగం కలిగియున్నాడో ఆలోచించు. "వెళ్లి కడుగుకో నీవు స్వస్థత పొందుతావు" అని అతనికి వాగ్దానం చేయలేదు." "వెళ్లి కడుగుకొను"మని మాత్రమే అతనికి చెప్పాడు. అలాటి/ వింతైన ఆజ్ఞకు నీవు ఎలా స్పందించేవాడవో? ఆ భిక్షగాడు మాత్రం – "వెళ్లి కడుగుకొని చూపుగలవాడై వచ్చెను" (7సి వ.).

గుడ్డివాడు క్రీస్తుకు ఎందుకు లోబడ్డాడు? తన కండ్లమీదనున్న బురద కడుగు కొనడానికి ఎక్కడో ఒక చోటికి అతడు వెళ్లాడంటే నేను అర్థం చేసికోగలను, కాని సిలోయము కోనేటికే ఎందుకు? ఆ కోనేటికి అతడు కొంత దూరంగా ఉన్నాడన్న సంగతి మనం అర్థం చేసికోగలం[15] ఆ మనుష్యుడు చూడలేడన్న సంగతి మరచిపోవద్దు. మనలో ఎక్కువ మంది మైళ్లు దూరం నడచిన దానికంటె అతడు కొన్ని గజాలు చేరడం కష్టతరమౌతుంది. జన సమర్థతతో యెరూషలేము యిరుకైన వీధుల గుండా మెల్లమెల్లగా దాటిపోవడం నీవు చూడగలవా? ఆ ప్రయాణం ఎంత కష్టంగా ఉంటుందో! "యేసు చెప్పిన దానిని అతడు ఎందుకు చేశాడు?" అని నేను మరల అడుగుతున్నా.

తన కన్నులు ఎలా తెరువబడ్డాయనే ప్రశ్నకు వాడు – "యేసు అను నొక మనుష్యుడు బురదచేసి నా కన్నులమీద పూసి–నీవు సిలోయమను కోనేటికివెళ్లి కడుగుకొనుమని నాతో చెప్పెను: నేను వెళ్లి కడుగుకొని చూపుపొందితిననెను" (11 వ.). యేసును గూర్చియు ఆయన చేసిన అద్భుతములను గూర్చియు అతడు వినియుండవచ్చు (7:31 చూడు). నిజంగా యేసు ఎవరన్న విషయంలో అతనికిగల జ్ఞానం చాలా తక్కువ (9:17, 36లను చూడు). అయినప్పటికి, "వెళ్లి కడుగుకొనుమని" ప్రభువు అతనికి చెప్పిన

మాటలు అతని హృదయంతో మాటలాడినట్టుంది, “నేను దీన్ని చేయాలి” అనే భావనను ఆ గుడ్డివానికి కలిగించియుండవచ్చు.

ఈలాగున, “వాడు వెళ్లి కడుగుకొని చూపుగలవాడై వచ్చెను” (7సి వ.). “చూపుగలవాడై వచ్చెను” అను ఈ మాటలలో ఎంత అద్భుతం ఇమిడి ఉందో అతడింతకు ముందెన్నడు చూపు కలిగిన వాడు కాదు. రంగులను గూర్చి అతడు వినియున్నాడు. వర్ణనలను అతడు ఆలకించియుంటాడు, ఆకారాలను అతడు తడివి చూచియుంటాడు. అయినా ఏది ఎలాగుంటుందో అతనికి ఏ విధమైన జ్ఞానమూ లేదు.

ఈ దృశ్యాన్ని నీ మనస్సులో నిలుపుకో. సిలోయమను కోనేటి మార్గంలో వాడు తొట్రుపడియుంటాడు. దోసిళ్లతో నీళ్లు తీసికొని ఎండిన మట్టియున్న తన కండ్లమీద కొట్టుకొని ఆ మట్టిని నెమ్మదిగా తొలిగించుకొని యుండవచ్చు, కడకు, అతడు తన కన్నులు తెరిచినప్పుడు, అతడు చూడగలిగాడు! అతడు నీళ్లను చూడగలిగాడు, తన చేతులను చూచుకో గలిగాడు! వాడు తన తలపైకెత్తి: జనసమూహము రద్దీని చూడగలిగాడు! అతడు పైకి చూచినప్పుడు, వాడు ఆకాశాన్ని చూడ గలిగాడు. పక్షులను కూడ చూడగలిగాడు! అతని ఆశ్చర్యాన్నీ ఉల్లాసాన్నీ ఊహించు! ఈ దీవెనలన్నీ, అంతకంటే ఎక్కువ కూడ “చూపుగలవాడై వచ్చెను” అనే మాటల క్రింద చెప్పబడ్డాయి.[16]

14వ వచనం ప్రకారం, “యేసు బురదచేసి వాని కన్నులు తెరచిన దినము విశ్రాంతి దినము” ఈ కథ జరుగుతున్న కొలది ఈ సంగతిని జ్ఞాపకముంచుకో. యేసు మరో వ్యక్తిని సబ్బాతు దినాన బాగుచేశారు! సంకటం ముప్పిరిగొంది!

### పరిష్కరించవలసిన సమస్య (8–14 వచనాలు)

అతడు చూడగలిగిన మీదట ఎక్కడికి పోవాలి? యేసు ఎక్కడ ఉన్నారో అతనికి ఏమీ తెలియదు (1, 12 వచనాలు). అతడు గతంలో అడుక్కున్న స్థలానికి వెళ్లడం సముచితం కాదు – గనుక అతడు యింటికి వెళ్లాడు.

వాని పొరుగువారు వానిని చూచినప్పుడు, అతడో కాదో వారికి నిశ్చయంగా తెలియలేదు. ఇతడు వానివలె కన్పించాడు, కాని అతడు గుడ్డివాడుగా నున్నప్పటి నడకలా అతడు నడవడం లేదు. అతని కన్నులు తెరచుకుని చూస్తున్నాయి. ప్రతి క్రొత్త దృశ్యం ఆకర్షిస్తున్నందున, అతని తల అటు యిటు తిరుగుతుంది. గతంలో అతని ఎరిగిన వారిలో – “వీడే అని కొందరును, వీడుకాడు, వీని పోలియున్న యొకడని మరి కొందరును అనిరి” (9ఎ వ.). వారు అలా వాదించు కొనుచుండగా – “వాడైతే నేనేయనెను” (9బి వ.). అతడు ప్రశ్నలకు జవాబిస్తూ తన కథను తిరిగి చెప్తుతూ అతడు చిరునవ్వు నవ్వియుండవచ్చు.

> వారు – నీ కన్ను లేలాగు తెరువబడెనని వాని నడుగగా వాడు – యేసు అను ఒక మనుష్యుడు బురదచేసి నా కన్నులమీద పూసి – నీవు సిలోయమను కోనేటికివెళ్లి కడుగుకొనుమని నాతో చెప్పెను; నేను వెళ్లి కడుగుకొని చూపు పొందితిననెను. వారు, ఆయన ఎక్కడనని అడుగగా వాడు, నేనెరుగననెను (10–12 వచనాలు).

అతనిని అపొస్తలులు విడెవడని చిక్కు సమస్యగా చూచారు; ఇప్పుడు అతని ఇరుగుపొరుగు వారు నిర్ధారించవలసిన సమస్యగా పరిగణించారు. వాస్తవమైన అద్భుతం వారిని కలవరపరచింది. ప్రభువైన యేసు ఆ అద్భుతం చేసినట్లు ఘనతయివ్వబడినందున, అది వారిని తికమక చేసింది (16, 22 వచనాలు). మరియు ఆ అద్భుతం సబ్బాతు దినాన జరగడం వారిని కలతపరచింది (14 వ.). ఈ విషయాలను వారు విప్పలేక యున్నారు. అందువలన, సమస్త ప్రశ్నలకు జవాబులున్నాయని ఎవరిని వారు నమ్మారో, వారి యొద్దకు అతనిని తీసికొని (ఈడ్చుకొని) వచ్చారు. అలా జవాబులున్నవారు యెరూషలేములోని మతనాయకులట (13 వ.).[17]

## సమస్యను తేలికగా చూచారు (15–17, 22 వచనాలు)

ఏమి జరిగిందో పరిసయ్యులు ఆ మనిషిని అడిగారు, అతడు తిరిగి తన కథను చెప్పాడు (15 వ.). ఈ సంభాషణలో యేసు అనే నామం వినిపించలేదు. అయితే అతన్ని కలిసికొన్న మనిషి ఎవరో సరిగ్గా ఆ అధికారులకు తెలుసు (22 వ.). అతనిని బాగుచేసిన వ్యక్తిని గూర్చి వారు విన్నప్పుడు, "ఈ మనుష్యుడు[18] విశ్రాంతి దినము ఆచరించుటలేదు గనుక దేవుని యొద్ద నుండి వచ్చినవాడు కాదనిరి" (16ఎ వ.).

గతంలో ప్రభువు సబ్బాతు దినాన ఒకని స్వస్థపరచినందుకు యెరూషలేము మతనాయకులు క్రీస్తును ఎదిరించారు (యోహాను 5:1, 9, 10, 16, 18; 7:21–23). ఈసారి ఆయన కేవలం స్వస్థపరచడం మాత్రమే కాదు; ఆయన బురద చేశాడు కూడా.[19] వారి పారంపర్యాచారం ప్రకారం, ప్రభువైన యేసు ఒక్కసారి మాత్రమే కాదు, పలుమారులు సబ్బాతు దినాన పని చేశారు!

క్రీస్తును గూర్చి అధికారులు చేసిన రీజనింగ్ ఈ క్రింది విధంగా ఉన్నట్టుంది.[20] దీన్ని లాజిక్‌లో–సిలోజిజం అంటారు.

- మేజర్ ప్రిమైస్: "సబ్బాతును గూర్చి మా పారంపర్యాచారాలను అతిక్రమించేవాడు పాపి."
- మైనర్ ప్రిమైస్: "సబ్బాతును గూర్చి మా పారంపర్యాచారాలను యేసు అతిక్రమించుచున్నాడు."
- కంక్లుషన్: గనుక, "యేసు పాపియే."

సిలోజిజంలో, మేజర్ ప్రిమైస్, మైనర్ ప్రిమైసులు నిజమైతే, కంక్లూషన్ తప్పక నిజమైయుండాలి. పరిసయ్యుల సిలజిజంలో ఉన్న సమస్య ఏమంటే, వారి మేజర్ ప్రిమైస్ నిజం కాదు. అది ఎందుకు నిజం కాదంటే, వారి పారంపర్యాలు దేవుని వలన కలిగినవి కావు; అవి మానవ మాత్రులవే (మత్తయి 15:1–9ని చూడు).

పరిసయ్యులు చేసే క్రాస్ ఎక్జామినేషన్ నేపథ్య మాత్ర దర్శనాన్ని 16వ వచనం చివరి భాగం యిస్తుంది "మరికొందరు [అంటే, మతనాయకులలోనే మరికొందరు] –

పాపియైన మనుష్యుడు ఈలాటి సూచక క్రియలేలాగు చేయగలడనిరి" (16బి వ.).[21] వారి సిలోజిజం తప్పుడుది అనే సంగతి వారు గ్రహింపరైరి. అయితే వారిలో కొందరు తమ కంక్లుషన్ కరక్టు కానట్టు కన్పిస్తుంది అని అంటారు. "ఇట్లు వారిలో భేదము పుట్టెను." (16సి వ.). చట్ట ప్రకారం, విభజన కోరదగినది కాదు (1 కొరింథీ. 1:10), కాని ఈ సందర్భంలో అది మంచిదే. క్రీస్తు పరిచర్య కఠిన హృదయాలు, క్రూరులైన సభవారి మీద కూడ తన ప్రభావాన్ని కనుపరిచింది![22]

ఏదియెలాగున్నా, అధిక సంఖ్యాకులు, దాన్ని మనస్సున పెట్టలేదు. స్వస్థపరచబడిన వానిని ప్రశ్నించుటయందు కొనసాగారు: "అతడు నీ కన్నులు తెరిచినందుకు నీవతని గూర్చి ఏమనుకొనుచున్నావని" అడిగారు. (17ఎ వ.). అందుకు వాడు – "ఆయన ఒక ప్రవక్త అనెను"[23] (17బి వ.). నిజంగా యేసు ఎవరో వానికి తెలియలేదు. కాని, ఆయన ఆ అద్భుతము చేయగలిగినందున, కనీసం ఆయన ప్రవక్త అయ్యుండాలనేది అతని అంచనా.[24]

**తలవని ఆపదనుండి తొలిగిపోవాలి (18–23 వచనాలు)**

తాను పొందిన స్వస్థత విషయం వాడు అబద్ధమాడుతున్నట్టు ప్రశ్నించేవారిలో కొందరు తలంచారు.[25] గనుక వారు వాని తల్లిదండ్రులను పిలువనంపారు (18 వ.). ఆ దేశంలోని గొప్ప పలుకుబడిగల మనుష్యుల ఎదుట వాని తలిదండ్రులు వణకుతూ నిలిచారు (22 వ.). ఆ సభవారు వారిని మూడు ప్రశ్నలు అడిగారు: (1) "మీ[26] కుమారుడు వీడేనా?" (2) వాడు గుడ్డివాడై పుట్టాడా?; (3) అలాగైతే ఇప్పుడు వీడేలాగు చూచు చున్నాడు? (19 వ.).

మొదటి రెండు ప్రశ్నలకు వాని తల్లిదండ్రులు అవుననే జవాబులు చెప్పారు. మూడవ ప్రశ్నకు బదులివ్వడానికి వారు నిరాకరించారు: "వాని తల్లిదండ్రులు యూదులకు భయపడి ఆలాగు చెప్పిరి; ఎందుకంటె ఆయన క్రీస్తు అని యెవరైనను ఒప్పుకొనినయెడల వానిని సమాజమందిరములో నుండి వెలివేతుమని యూదులు అంతకమునుపు నిర్ణయించుకొని యుండిరి" (22 వ.). సమాజ మందిరములో[27] వెలివేయడంలో సాంఘీక, రాజకీయ, ఆర్థిక, మతసంబంధమైన పర్యవసానాలను ఎదుర్కోవలసి యుంటుంది. సమాజ మందిరములో నుండి ఎవడైనా వెలివేయబడ్డాడంటే, వాడు యూదయ జాతినుండి[28] వేరుచేయబడిన వాడై యుంటాడు. యూదా మతాధికారుల చేతిలో వెలివేయడమనేది బలీయమైన ఆయుధంగా ఉంటుంది.

స్వస్థపరచబడిన వానిని చూచి ఎవరైనా ఆనందిస్తారని మనం సహజంగా ఎదురుచూస్తాం, ఎవడూ ఆనందించనట్టు కన్పించదు. ఆ మనుష్యుడొక పరిష్కరించ వలసిన సమస్యయైనట్టు పొరుగువారు తలంచారు. అతని తల్లిదండ్రులు తప్పించుకొని తిరుగవలసిన ఆపదగా వాని చూచారు. ఆ మనుష్యుడు ఎలా దృష్టి పొందాడు అనేదానికి సంబంధించిన – ప్రశ్న 3వ దానికి – "ఇప్పుడు వీడేలాగు చూచుచున్నాడో యెరుగము; ఎవడు వీని కన్నులు తెరిచెనో అదియు మేమెరుగము; వీడు వయస్సు వచ్చినవాడు,[29] వీనినే అడుగుడి; తన సంగతి తానే చెప్పుకోగలడని వారితో అనిరి" (21 వ.).

**అణచివేయవలసిన చీడ (24-34 వచనాలు)**

తల్లిదండ్రుల నుండి ఏ సంతృప్తిపొందని పరిసయ్యులు తిరిగి వారి కుమారుని మీదనే పడడానికి పూనుకున్నారు. "కాబట్టి వారు గ్రుడ్డివాడై యుండిన మనుష్యుని రెండవమారు పిలిపిం"చారు (24ఎ వ.). తాను చూపు పొంది ఊహించినదానికి భిన్నమైన దానిని చూస్తున్నాడు. ద్వేషాన్ని గూర్చి అతడు విన్నాడు; ఇప్పుడు, తొలిసారిగా దాన్ని అతడు చూస్తున్నాడు: కోపంతో కళ్ళు మెరిసాయి, పెదవులు వంకర తిరిగాయి, నమ్మలేనట్టుగా నుదురు ముడుచుకుంది.

"దేవుని మహిమపరచుము; ఈ మనుష్యుడు పాపియని మేమెరుగుదుమని వానితో" అన్నారు (24బి వ.). "దేవుని మహిమపరచుము" అనడంలో, యేసుకు బదులు దేవునికి మహిమనిమ్మని అర్థం కావచ్చు. సత్యం చెప్పమనడానికి అది ప్రమాణంగా కూడా వాడి ఉండవచ్చు (యెహోషువా 7:19 చూడు). అందులో సూచన ఏమిటంటే – "నిజంగా ఏమి జరిగిందో మాకు చెప్పు" అని!

దాని తరువాత జరిగిన సంభాషణ ముఖ్యమైనది లేక గణనీయమైనది. ఎంతగా అతనిని వారు తప్పించాలని చూచారో, అంతగా క్రీస్తు నందు అతని విశ్వాసము బలపడింది. గుడ్డివానిగా జన్మించిన అతనికి, భిక్షకునిగానే జీవితం నిర్ణయమైంది కనుక అతడు నిరక్షరాస్యుడై ఉండవచ్చు, కాని వాడు పండితులైన తన పరపక్షం వారిని మృగప్రాయులుగా చేశాడు.

"వాడు – ఆయన పాపియో కాడో నేనెరుగను; ఒకటి మాత్రము నేనెరుగుదును; నేను గ్రుడ్డివాడనై యుండి ఇప్పుడు చూచుచున్నాననెను" (25 వ.) అతనిని వారు బలవంతం చేయ ప్రయత్నించారు (26 వ.). ఉద్రేక పూరితుడై, ఆ మనుష్యుడు యిలా అన్నాడు: "ఇందాక మీతో చెప్పితిని గాని మీరు వినక పోతిరి; మీరెందుకు మరల వినగోరుచున్నారు?" (27ఎ వ.). "మీరును ఆయన శిష్యులగుటకు కోరుచున్నారా[30] యేమి అని వారితో" వాడన్నాడు (27బి వ.).[31]

వారు అతనిని హేళన చేయబూనారు. గనుక "వారు – నీవే వాని శిష్యుడవు; మేము మోషే శిష్యులము; దేవుడు మోషేతో మాటలాడెనని యెరుగుదుముగాని వీడెక్కడ నుండి వచ్చెనో యెరుగమని చెప్పి వానిని దూషించిరి" (28, 29 వచనాలు).

"– ఆయన ఎక్కడ నుండివచ్చెనో మీరెరుగకపోవుట ఆశ్చర్యమే" అని అతడన్నాడు (30ఎ వ.). తను బాగుచేసిన వ్యక్తి ఆనాటి జనులలో అద్భుత వ్యక్తి: అయినా సమస్తం ఎరుగుదుమని చెప్పుకునే వారు, ఆయనను ఎరుగమని ఒప్పుకొంటున్నారు (30బి వ.).

ఆ యువకుడు యిలా అన్నాడు: "దేవుడు పాపుల మనవి ఆలకింపడని యెరుగుదుము: ఎవడైనను దేవభక్తుడైయుండి ఆయన చిత్తము చొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి ఆలకించును" (31 వ.). ఆ నాయకులు మోషేను అనుకరిస్తున్నట్టు చెప్పుకొంటున్నందున, దేవుడు పాపుల మనవి ఆలకించడని లేఖనాలు బోధిస్తున్నట్టు వాడు వారికి గుర్తు చేస్తున్నాడు (1 సమూ. 8:18; యోబు 27:9; కీర్తన 18:41; 34:15, 16; 66:18; 145:19, 20; సామెతలు 1:28; 15:29; యెషయా 1:15; 59:2; యెహెజ్కేలు 8:18లను చూడు).[32]

అతడు యింకను యిలా అన్నాడు: "పుట్టుగ్రుడ్డివాని కన్నులెవరైన తెరచినట్టు లోకము పుట్టినప్పటి నుండి వినబడలేదు" (32 వ.). గతంలో గొప్ప అద్భుతాలు జరిగాయి, కాని యేసు లోకములోనికి అవతరించేవరకు ఎవ్వడూ కండ్లు చూపు పొందలేదు.[33] మనకు తెలిసినంతవరకు, జన్మనుండే కండ్లు లేనివానిని యింతకు మునుపు క్రీస్తు కూడా స్వస్థపరచలేదు.[34]

గనుక అతడు తీర్పు చెప్పాడు: "ఈయన దేవుని యొద్దనుండి వచ్చినవాడు కానియెడల ఏమియు చేయనేరడని వారితో చెప్పెను" (33 వ.). ప్రభువు మీద పరిసయ్యులు ఒక తప్పుడు సిలజిజంను సూచించారు: ఈ భిక్షగాడైతే ఇప్పుడు వారిమీద కాదనలేని చట్టరీతిగా చెల్లు సిలజిజమ్‌ను ఉపయోగించాడు:

- మేజర్ ప్రిమైస్: "దేవుడు పాపుల మనవి ఆలకించడు"
- మైనర్ ప్రిమైస్: "దేవుడు ఈయన మనవి వింటున్నాడు"[35]
- కంక్లుషన్: "గనుక, ఈయన పాపి కాడు!"

నాయకులు అతని తర్కానికి బదులు చెప్పలేకున్నారు, గనుక వారి తర్కానికి పాత ట్రిక్కు ఒకటి ఉపయోగించారు: తాము బదులు చెప్పలేక పోయినప్పుడు, వాదం చేసేవాడికి ఎదురు తిరగాలి. అందుకు వారు – "నీవు కేవలము పాపివై పుట్టినవాడవు,[36] నీవు మాకు బోధింపవచ్చితివా?" అని అన్నారు (34ఎ వ.).

"వానిని వెలివేసిరి" (34 వ.). వారు ద్వారములోనుండి వెలుపలికినెట్టి వేశారు అనే భావం కావచ్చు. ఇది "సమాజ మందిరములోనుండి" (22 వ.) వెలివేయడమే కావచ్చు. తన తల్లిదండ్రులు దేనికి భయపడ్డారో దానికే వానిని గురి చేశారు. తన జనములో నుండి అతడు వెలివేయబడ్డాడు.[37] ఎలాటి దినాన్ని అతడు చవి చూచాడో:[38] ఉదయం గుడ్డివాడు, పగటిపూట స్వస్థత పొందాడు, దేశపు మహా సభ ఎదుటికి పిలువబడ్డాడు, రాత్రి తిరిగి వచ్చే సరికి దేవుని యింటి నుండి బహిష్కరించబడ్డాడు.

**రక్షింపబడవలసిన వ్యక్తి (35–38 వచనాలు)**

మహాసభ ద్వారాలనుండి వెలుపలికి వచ్చిన ఆ యువకుడు ఎక్కడికి వెళ్లాడు? అతడు దేవాలయంలో ఉండలేకపోయాడు, భిక్షమెత్తుకునే అతని చోటుకు వెళ్లలేదు, తన యింటికి గాని దాని పరిసరాలకుగాని తిరిగి వెళ్లే మనస్సు లేదు.[39] ఎక్కడికి వెళ్లవలెనో దిక్కుతోచని వాడుగా మిగిలి పోయాడు. అది ఎలా ఉంటుందో మీలో కొందరికి తెలిసియుండవచ్చు. మనకు తెలిసిందంతా కూడ, అతడు ఏదో ఒక బహిరంగ స్థలమునకు వెళ్లినట్టు కన్పిస్తాడు (35, 39, 40 వచనాలు). అతడు ఎక్కడికి వెళ్లాడోగాని, ప్రభువు మాత్రం అతనిని కనుగొన్నారు: "పరిసయ్యులు వానిని వెలివేసిరని యేసు విని వానిని కనుగొని ..." (35 వ.). కథ మొత్తంలో ఈ భిక్షగాని విషయంలో ప్రభువే కార్యాన్ని ప్రారంభిస్తున్నారు – ఆయన మన విషయంలో కూడా అలాగే చేస్తారు (1 యోహాను

4:10). కథ యావత్తులో క్రీస్తు మాత్రమే అతనిని ఒక వ్యక్తిగా గుర్తించినట్టుగా కూడ ఉంది. గతంలో, బాగుపడవలసిన వ్యక్తిగా ఆయన వానిని చూచారు; ఇప్పుడు వానిని రక్షించవలసిన వ్యక్తిగా చూస్తున్నారు.

క్రీస్తు "–నీవు దేవుని కుమారునియందు విశ్వాసముంచు చున్నావా? అని (వానిని) అడిగెను"[40] (35బి వ.). గ్రీకులో "నీవు" అనే పదం నొక్కి పలుకబడింది. "నీవు మనుష్య కుమారునియందు విశ్వాసముంచుచున్నావా?" అని అనేక ప్రాచీన ప్రతులలో ఉంది.[41]

అందుకు వాడు "–ప్రభువా, నేను ఆయనయందు విశ్వాసముంచుటకు ఆయన ఎవడని అడిగాడు" (36 వ.). ముందుగా,[42] అతడు యేసు మాటలను విన్నాడు, గాని ఆయనను చూడలేదు. గమనించు: ఆయనను చూడకముందే నమ్మకం కలిగింది. విశ్వసింపనొల్లని వానికి లోకంలో ఉన్న రుజువంతటిని ముందుకు తీసికొనివచ్చి వాని ఎదుట పెట్టు, దానికి ఏ ఫలితముండదు. విశ్వాసమనేది ఎంతగా వివేచన యొక్క స్పందనయైయుంటుందో అంతగా చిత్తము యొక్క ప్రత్యుత్తరమైయుంటుంది.

అందుకు "యేసు – నీవాయనను చూచుచున్నావు, నీతో మాటలాడుచున్నవాడు ఆయనే అనెను" (37 వ.). "నీవు ఆయనను చూస్తున్నావు! నేను మనుష్యకుమారుడను!" అని ఆయన తెలిపారు.

క్రీస్తు ఆ మాట చెప్పినప్పుడు ముక్కలన్నీ వాటి స్థానాల్లో పడిపోయాయి. అందుకు వాడు "ప్రభువా, నేను విశ్వసించుచున్నానని" చెప్పాడు (38ఎ వ.). శారీరకమైన గుడ్డితనం నుండి చూపుపొందడానికి కోనేటివద్ద వానికి కొన్ని క్షణాలు మాత్రమే పట్టాయి. కాని, ఆత్మ సంబంధమైన అంధకారం నుండి వెలుగులోనికి వచ్చుటకు గంటలు పట్టాయి.

ఆ మనిషి యొక్క విశ్వాసపు ప్రయాణం ఒక ముగింపుకు వచ్చింది. అతడు ప్రభువును – "యేసు అను ఒక మనుష్యుడు" అని అన్నాడు (11 వ.). తరువాత ఆయనను "ప్రవక్త" అని తలంచాడు (17 వ.). ఈయన "దేవుని యొద్ద నుండి వచ్చినవాడ"ని భావించాడు (33 వ.). చివరిగా అతడు ఆయనను "ప్రభువా" అని సంబోధించాడు (38 వ; చూడు అపొ. 2:36; 1 కొరింథీ. 12:3). నన్ను గాని – మరి ఏ నరమాత్రునైనా – నీవు ఎక్కువగా ఎరిగే కొలది ఎక్కువ లోపాలు కన్పిస్తాయి, ఎక్కువ నిరాశ చెందిన వాడవైయుంటావు. అయితే, ప్రభువైన యేసును నీవు అధికంగా ఎరిగే కొలది, "ఆశ్చర్యం అధికమౌతుంది సరిగదా, అది అప్పటికి మాత్రమే కాదు – నిత్యత్వంలో కూడ అది సత్యమై యుంటుంది."[43]

స్వస్థపడిన ఆ యువకుడు "ఆయనకు మ్రొక్కెను" (38బి వ.).[44] ఇది తక్షణం కలిగిన ప్రతిస్పందన. మ్రొక్కమని ఆ బిచ్చగానికి ఎవ్వరూ ఆదేశించలేదు. తన శరీరాత్మలకు వెలుగును తెచ్చిన వానికి మ్రొక్కాలని అతడు కోరుకున్నాడు. క్రీస్తు నిజంగా ఎవరైయున్నారో ఆయన వానికేమి చేశారో ఒక వ్యక్తి గ్రహించినప్పుడు, ఆయనకు మ్రొక్కి ఆయనను పూజించకుండ ఉండలేడు!

## గుడ్డివారు (39-41 వచనాలు)

కథ ఇంకా కాలేదు. ఆయన యందు విశ్వాసముంచవచ్చిన భౌతికమైన అంధుడగు

భిక్షగానికిని, తనయందు విశ్వాసముంచ నిరాకరించిన ఆత్మసంబంధమగు అంధులైన పరిసయ్యులకు గల తారతమ్యాన్ని ప్రభువు సూచించారు. ఆ మనుష్యుడు వెలుగువైపు నడుస్తుండగా, క్రీస్తు శత్రువులు అంధకారంలోనికి యింకను జోగిపోతూనే ఉండిపోయారు.

బాగుపడిన ఆ యువకుని ప్రభువు బహిరంగ స్థలములో కనుగొనినట్టు ముందుగా అనుకున్నాం. అప్పటికి యేసు నామము ప్రతివాని నాలుక మీద ఉంది (యోహాను 7:12). వెలివేసిన వానిని గూర్చిన వదంతి పాకిపోయింది. (యోహాను 9:35) అపఖ్యాతిగల ఇద్దరు ఒకచోట కలిసేసరికి జనులందరూ ఆసక్తితో వచ్చిచేరారు – క్రీస్తును చంపజూచే వారితో సహా – అంటే, ఆ భిక్షగాన్ని కొంచెం సేపటికి ముందు వెలివేసిన వారు కూడ అక్కడికి వచ్చియుంటారు (40 వ.).

క్రీస్తు జనసమూహమువైపుకు తిరిగి, "ఈ తీర్పు నిమిత్తము నేనీ లోకమునకు వచ్చితినని చెప్పెను" (39బి వ.). ఆయన ఈ లోకానికి అవతరించిన కారణం పాపులను రక్షించడానికి (యోహాను 3:17; 12:47; లూకా 19:10చూడు),[45] ఆయన వచ్చిన దానికి ఒక ప్రతిఫలము ఈలాటి తీర్పే (యోహాను 5:22; 12:48). వెలుగు ప్రకాశించడం మాత్రమేగాక, అది లోపాన్ని ఎత్తిచూపుతుంది కూడ.

ఆయన ఈ కారణం తెలుపుతూ యిలా అన్నారు: "చూడని వారు చూడవలెను, చూచు వారు గుడ్డివారు కావలెను" (39బి వ.). ప్రభువు భౌతికమైన అంధత్వం, ఆత్మసంబంధమైన అంధత్వం అనేవాటిని యిలాగు ఉపయోగించారు. భౌతికమైన గుడ్డివారు చూపుపొందునట్టు ఆయన వచ్చారు. అదే సమయంలో, ప్రత్యేకమైన ఆత్మసంబంధమైన దృష్టి ఉందని చెప్పుకునే వారి యొక్క నిజమైన అంధత్వాన్ని వెలుగులోనికి తెచ్చుటకు ఆయన వచ్చారు.

ఆ మాటలు ఆలకించుతున్న పరిసయ్యులు ఆ సంగతులు తమ్మును గూర్చియేనని అనుమాన పడ్డారు. "–మేము గుడ్డివారమా?" అని అడిగిరి. అంటే, "నీవు నిజంగా మా గురించి మాటలాడ లేదు కదూ?" అన్నట్టు వారు భావించారు. "అందుకు యేసు – మీరు (గుడ్డివారైతే మీకు పాపము లేకపోవును గాని – చూచుచున్నామని మీరిప్పుడు చెప్పుకొను చున్నారు గనుక మీ పాపము నిలిచియున్నదని చెప్పెను" (41 వ.). ఇంతకు ఆయన ఆ మతనాయకులకు చెప్పిందేమంటే, "మీరు భౌతికంగా గుడ్డివారైయున్నట్టయితే, అది దేవునితో మీకున్న సంబంధాన్ని బాధించదు; కాని ఆత్మసంబంధమైన మీ గుడ్డితనాన్ని అంగీకరించకుండ ఎంత కాలం సత్యాన్ని మీరు నిరాకరిస్తారో, అంతకాలం మీకు ఏ నిరీక్షణయులేదు."

భౌతికమైన అంధత్వం ఎంత భయంకరమైనదైనా, ఆత్మసంబంధమైన గుడ్డితనానికి పోల్చితే అది ఏ మాత్రమును ఎన్నదగినది కాదు. దేవుని అంగీకారం పొందాలంటే, ఒకనికి నిష్కపటమైన హృదయం ఉండాలి (లూకా 8:15). మనం సత్యాన్ని ప్రేమించాలి (2 థెస్స. 2:10). దేవుని వాక్యం నొద్దకు వినయంతో రావాలి (యాకోబు 1:21). ముందుగా మనకున్న భావాలను బట్టి లేఖనాలను మనం అపార్థం చేయకూడదు (2 పేతురు 3:16). "చూడనొల్లని వారంత గుడ్డివారు మరెవ్వరును ఉండరు" అని ఒక వ్యక్తి అన్నాడు.

## ముగింపు

చూపు వచ్చినవాడి సంగతి ఏమయిందో మనకు తెలియదు. సమాజమందిరం నుంచి వెలివేసిన తరువాత అతని జీవితం సాఫీగా సాగి ఉండదు. అది అతని సడలని పట్టుదలతో సంఘర్షించింది. నా ఊహ ఏమిటంటే అతడు ఎప్పటికీ క్రీస్తుకు సమర్పణగల శిష్యునిగా ఉండిపోయాడని.

"లోకమునకు వెలుగై"యున్న ప్రభువును నిరాకరించితే కలిగే వైపరీత్యాన్ని బోధించడానికి ఈ కథ ఉపయోగపడింది. కంటికి కట్టినట్టు తెలియజేసే మరొక పాఠమేమంటే ఆత్మసంబంధమైన గుడ్డివారమై యుండి ఆ విషయం గ్రహించలేని పరిస్థితి ఉండవచ్చుననేది. స్వపరీక్ష చేసికోమని యోహాను 9 బిగ్గరగా కేకవేస్తుంది (2 కొరింథీ. 13:5 చూడు).

నీవు యింకను "వెలుగు"నొద్దకు రాకుంటే, నేడే రమ్మని నిన్ను నేను ప్రోత్సహించు తున్నాను.[46] నీవు భౌతికమైన గుడ్డివాడవై యుండి చూపు లభిస్తే ఎంతగా ఉల్లసిస్తావో ఊహించుకో. ఆత్మసంబంధమైన దృష్టిని పొందడం అంతకంటే గొప్పదైయుంది!

జాక్ కూపర్ అనే వైద్యుడు కండ్ల ఆపరేషన్ చేయడంలో ప్రఖ్యాతిగాంచినవాడు. ఆపరేషన్ అనంతరం, అతడు బాండేజిని చీకటి గదిలో విప్పుతాడు. రోగి కళ్ళు సానుకూలమయ్యాక, కిటికీ తలుపును తెరుస్తాడు. ఆ సమయంలో, "నేను వెలుగును చూస్తున్నానని" తరచుగా వ్యక్తి అంటూ ఉంటాడు. "అప్పుడే కాదు," అంటాడు వైద్యుడు. తన గదిలోనికి ఆ రోగిని తీసికొని పోయి కంటికి సంబంధించిన చార్టును చదువమంటాడు. యోహాను 3:16లో నుండి ఎత్తి వ్రాసిన మాటలతో ఆ కంటి చార్టు అసాధారణంగా ఉంటుంది. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయన అనుగ్రహించెను" అని రోగి చదువుతాడు.[47] అప్పుడు డాక్టరు కూపర్, "నీవు యిప్పుడు వెలుగును చుస్తున్నావు" అని అంటాడు.[48]

నీవు వెలుగును చూచావా? ఆశ్చర్యమైన కృప అనే దానిలో ఒకలైను: "నేనొకప్పుడు తప్పిపోతిని కాని యిప్పుడు కనుగొనబడ్డాను, గుడ్డివాడనై యుండి యిప్పుడు చూచుచున్నాను."[49] నీవు కూడ దృష్టిని పొందవచ్చు – ప్రభువును ప్రేమించి ఆయనకు లోబడినట్టయితే!

## నోట్సు

యోహాను 3:16ను సూచించే ఒక కంటి చార్టును నీవు వేయవచ్చు. "ఆశ్చర్యమైన కృప" అనే పాటను నీవు పాడవచ్చు. ఈ పాఠానికి ముందు వెనుకల ఈ పాటను పాడవచ్చు.

ఈ ప్రసంగంలో ఈ అధ్యాయాన్ని వివరంగా కవర్‌చేయడానికి ప్రయత్నించా. లేఖన భాగంలో ఒక్క దానిపైననే నీవు దృష్టిని నిలుపుకోవచ్చు. భిక్షగాని "విశ్వాసానికి రాజ బాటను" నిదానించి వివేచించవచ్చు. ఈ లేఖనంలో ఒకే విషయం మీద నీ దృష్టిని

నిలుపుకోవచ్చు. "క్రీస్తు అని పిలువబడే మనిషి ఒక బోధకుడు" ఈ వ్యక్తి ... "దేవుని వద్దనుండి వచ్చినవాడు" చివరిగా ప్రభువు అని లేఖన భాగంలో విశ్వాసాన్ని ఋజువు చేసే మాటలను నొక్కిపలుకుతావు.

మరొక మార్గం ఏమిటంటే చీకటినుండి వెలుగుకు అనేదానిని బోధించడం. ఇలాంటి పాఠానికి ఉపోద్ఘాతం. భౌతికమై గుడ్డితనం కన్నా ఆత్మాగతమైన గుడ్డితనానికి అధిక ప్రాముఖ్యమిస్తుంది. శారీరకమైన, ఆత్మగతమైన అంధత్వాలకు అనేకమైన ఉపమానాలను బైబిల్ చూపుతుంది (లూకా 6:39; 2 పేతురు 1:9 మరియు ప్రకటన 3:18 ఉదాహరణకి) నీవు హెలెన్ కెల్లర్ జీవితం నుండి గాని ఇతర ప్రముఖులైన అంధుల జీవితం నుండి గాని ఉదాహరణలనివ్వవచ్చు. ఒక బోధకుడు శిష్యులకు చెప్పేముందు తన వంత తయారిగా 24 గంటలు కళ్ళకు గంతలు కట్టుకుని, చీకటిలో నివసించడం ఎంత కష్టమైన విషయమో స్వయానుభవం వల్ల తెలుసుకొన గోరాడు. ఈ విషయాన్ని ప్రయోగాత్మకంగా క్లాసులో చెప్పడానికి ఒక తెల్లని నల్ల కళ్ళద్దాలు కావాలి.

ప్రాథమికమైన మొదటి ప్రసంగానికి ఇలాంటి శీర్షికనే ఉపయోగించవచ్చు. భిచ్చగాని సంభాషణకు మనకు మధ్య సమానాంతరమును గీయవచ్చు. దానిని ఆరంభించడానికి ఇక్కడ కొన్ని ఆలోచనలివ్వబడ్డాయి.

1. మనం ఆత్మగతంగా గుడ్డివాళ్ళం. భిచ్చగానిలా మనం పుట్టుకతోనే గుడ్డివాళ్ళం కాదు. మనం దెయ్యమువలన గుడ్డివాళ్ళమయ్యాం (2 కొరింథీ. 4:4).

2. మనలకు ఆత్మ స్వాస్థ్యము కలుగజేయుటకు దేవుడు ఆసక్తిని చూపును.

3. స్వాస్థ్యము పొందు ప్రక్రియలో ప్రభువు మనకు గూడ పాత్ర నిచ్చును. (అతడు బిచ్చగానిని వెళ్లి కడుగుకో అని చెప్పుటలో తానొనరించు స్వాస్థ్య ప్రక్రియలో భాగము కల్పించెను).

4. నీటికి ఎటువంటి ప్రభావము లేదు. కాని మనకు వెళ్లి కడుగుకోమని చెప్పెను (అదేమిటంటే, బాప్టిజమ్ పొందమనడం).

5. విశ్వాసమే మన అణుకువకు ప్రధానం.

6. మనం పరివర్తన పొందేటప్పుడు, అటు తరువాత, మనలను నిరాసక్తులను చేసేవారు కొందరుంటారు. సామ్యములను తెలిపే ఒక పట్టికను చాక్‌బోర్డు సహాయంతోను, వోవర్ హెడ్ ప్రొజెక్టరుతోను, లేక పవర్ పాయింట్ తోనూ తయారు చేసుకోవాలి.

సభ ఎదుట స్వాస్థ్యము పొందిన వాడు చెప్పిన మాటలు నాకు నచ్చాయి. "నేను గుడ్డివాడినైనా, ఒక్క విషయం నాకు తెలుసు నేనిప్పుడు చూడగలను" (యోహాను 9:25బి). చేసిన ప్రతివాదానికి లేక అడిగిన ప్రతి ప్రశ్నకు నీవు జవాబు చెప్పలేవు. నీ విశ్వాసాన్ని ఆటంక పరచే ప్రతి ప్రయత్నాని ఎలా స్పందించాలో నీకు తెలియక పోవచ్చు. ప్రభువు నీ ఆత్మను రక్షించి నీ ప్రాణాన్ని కాపాడితే నీవు దృఢంగా చెప్పవచ్చు "ఒక విషయం నేనెరుగుదును నేను మునుపు గుడ్డివాడిని, ఇప్పుడు చూడగలను" అన్న దానిమీద ప్రసంగం చాలా మంది క్రైస్తవులకు ప్రోత్సాహమిస్తుంది.

నీకు గనుక కథనాత్మకంగా చెప్పే వీలుంటే ఈ కథ నీకు సరిగ్గా సరిపోతుంది. నీవు గుడ్డివాని పరంగా జరిగిన సంగతులనన్నింటిని చెప్పవచ్చు.

ఇక్కడ మరికొన్ని ఐడియాలివ్వబడ్డాయి. చాలామంది రచయితలు తమ ప్రసంగాలను ది బ్లైండ్ మాన్ కాల్స్ బ్లఫ్ (ఇది పిల్లల ఆటల్లోని బ్లైండ్ మాన్స్ బ్లఫ్). Alger ఫచ్ ప్రీచింగ్ క్రైస్ట్‌లో ఈ ఛాప్టర్‌ను The Day the Son Stood Still (యెహోషువ 10:12, 13 కథను నేపథ్యంగా తీసుకుని) అని పేరు పెట్టాడు. మీకు కనుక కొంత హాస్యపూరితమైన శీర్షికలు ఇష్టమైతే మచ్చుకు ఇక్కడొకటుంది. నీ కళ్ళల్లో ధూళి ఇక్కడుంది అని పెట్టవచ్చు (ఒక పాత యు. ఎస్ వాడుక).

---

సూచనలు

[1]"క్రీస్తు జీవితం,1లో" సూచక క్రియల చర్చను రివ్యూ చేయి. [2]"క్రీస్తు జీవితం, 4లో," "వేరొకరిని అంగీకరించకు" అనే పాఠమును చూడు. తన శత్రువుల యొద్దనుండి యేసు తప్పించుకొని పారిపోతూ ఉండవచ్చు. [3]గొప్ప సమస్యల వెనుక గొప్ప పాపమున్నదని తప్పు అభిప్రాయం నాడు నేడు కూడ ఉంది. యోబు స్నేహితులు కూడ ఈ కోవకు చెందినవారే. పౌలును గూర్చి మాల్టా జనం కూడ అలాగే తలంచారు (అపొ. 28:4). రబ్బీలు ఉపయోగించే ఒక లేఖన భాగం నిర్గమ 34:7. అయినా ఈ లేఖనం వ్యక్తిగత దోషాన్ని సూచించలేదు. దేవుని యొద్దనుండి వారు దూరమైనందున ఇశ్రాయేలీయులు బానిసత్వంలోనికి వెళ్లారు. వారి పిల్లలు ఆ బానిస బ్రతుకుల్లో పుట్టారు. ఇది దానికి ఉదాహరణగా ఉంది. [4]"రబ్బీ" అనేది – (ఉపదేశకుడు) బోధకుడు అనేదానికి గౌరవపదమైన బిరుదు. ప్రభువు దానికి సంబంధించిన తర్ఫీతు పొందలేదు గనుక మతాధికారులు ఆయనను రబ్బీగా గుర్తించలేదు. [5]నమ్మూ నమ్మకపో – బిడ్డలు పుట్టక ముందే పాపం చేశారని కొందరు రబ్బీలు బోధించారు. ఆలాటి ఉపదేశము పాత క్రొత్త నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటుంది. [6]సారాయిగాని డ్రగ్స్‌గాని పిండాన్ని బాధింపవచ్చు – పొగత్రాగడం, సుఖవ్యాధులవలనే. [7]ఆ మనుష్యుడుగాని వాని తల్లిదండ్రులుగాని ఎన్నడే పాపం చేయలేదని ప్రభువు చెప్పలేదు (రోమా 3:23). వాని గుడ్డితనం పాపఫలితం కాదని మాత్రమే ఆయన చెప్పారు. [8]శ్రమ అంతా సహజమైన భావనలో ఆదాము హవ్వల పాపఫలితమే (ఆది. 3:3, 17–19). కొన్ని పాపాలకు వెంటనే ఫలితాలుంటాయి (సామె. 13:15చూడు). అయితే శ్రమ అంతా పాపం నుండి వచ్చింది కాదు. ధన వృద్ధికీ నీతికీ, శ్రమకు పాపానికి సంబంధంలేదని కీర్తన 73 బోధిస్తుంది. ఇతరుల కంటె ఎక్కువ పాపం చేయనివారు బాధలనుభవించినట్టు ప్రభువు సూచించారు (లూకా 13:2–5). [9]కీర్తన. 119:71; 2 కొరింథీ. 12:9; హెబ్రీ. 12:7–13; యాకోబు 1:2, 3; ప్రకటన 7:14 ప్రతికూలంవలన కలిగే మేలును గూర్చిన లేఖన భాగాలు. [10]జీవితం అల్పమైనది (కీర్తన. 90:5, 16; యాకోబు 4:14; 2 పేతురు 3:8) దేవుని పని విషయంలో తొందర ఎల్లప్పుడుంటుంది. (ప్రసంగి 4:15; ఎఫెసీ. 5:16).

[11]స్వస్థపరచడంలో యేసు ఉమ్మిని వాడింది యిది మూడవసారి (మార్కు 7:33; 8:22–26) అయినా ఒకే పద్ధతిని నిరంతరం వాడలేదు. (మత్తయి 9:27–31; మార్కు 8:22–26). [12]దీవించబడడానికి మనుష్యుడు ఏదైనా ఒక పనిచేయాలని బైబిల్లో దేవుడు కోరినట్టుంది. [13]"క్రీస్తు జీవితం, 4లో" చూడు. సిలోయమను కోనేటి విషయం. [14]"క్రీస్తు జీవితం 4లో" యెరూషలేము పటము చూడు. [15]"క్రీస్తు జీవితం 4లో" గుర్తించినట్టు – స్త్రీల ప్రాంగణంలోని ముఖద్వారము నొద్ద యేసు ఆ భిక్షగాణ్ణి సంధించియుండవచ్చు. లేక బేతనియ మార్గంలో కావచ్చు. (మత్తయి 21:17; మార్కు 11:11; యోహాను 11:18 చూడు). ఎటు చూచినా సిలోయమను కోనేటికి అది కొంత దూరమే అయ్యుంటుంది. [16]ఇంగ్లీషులో నాలుగు పదాలున్నాయిగాని, గ్రీకులో మూడుపదాలే ఉన్నాయి. [17]ప్రశ్నలడిగినవారు పరిసయ్యులు (13, 15, 16, 40 వచనాలు). రెండుసార్లు మాత్రం వారిని "యూదులు" అని అన్నారు (18, 22 వ.). యెరూషలేములోని మతాధికారులు సాధారణంగా అలా పిలువబడ్డారు. సన్‌హెడ్రిన్ కూడే స్థలానికి యితన్ని తోడుకొనిపోయి ఉండవచ్చు. [18]"ఈ మనుష్యుడు" అనేది అవమానకరంగా సూచించడానికి ఉపయోగించిన పదం. [19]ఉమ్మివేసి మట్టిని చేయడం వారు ఒక పనిగా భావించారు. సబ్బాతు దినాచారమును గూర్చి "క్రీస్తు జీవితం, 2లో" చూడు. [20]సిలాజిజమ్ అనేది లాజిక్‌లో ఉపయోగించే పద్ధతి.

[21]యూదా మతనాయకుల మనస్సులో ఈ సంఘటన గొప్ప ప్రభావాన్ని కనుపరచింది (యోహాను 11:36, 37). [22]"క్రీస్తు జీవితం, 4లోని" కామెంట్స్ చూడు. [23]ఈ ప్రతిపాదనను యోహాను 4:19తో పోల్చిచూడు. [24]ఏలీయా ఎలీషాలు అద్భుతాలు చేశారు (1 రాజులు 18; 2 రాజులు 2:19–24; 4:18–44; 5:1–14). [25]మా ప్రాంతంలో "అతడు మాకు నేర్పించ కోరుతున్నాడు" అనే వాడుక ఉంది. [26]విచారణ చాలా సేపు జరిగియుండాలి. అతడు తన తల్లిదండ్రుల జవాబును కూడా వినియుండవచ్చు. ఆ మనుష్యుడు సమీపంగానే ఉండినట్టున్నాడు. [27]సమాజమందిరం నుండి వెలివేయబడడానికి

సంబంధించి, యోహాను 12:42; 16లను చూడు. [28]యూదా జనం నుండి కొట్టివేయబడడాన్ని గూర్చి సంఖ్యా. 15:30; లూకా 6:22లను చూడు. [29]"వయస్సు వచ్చినవాడు" అంటే అతడు ముప్పది ఏండ్లు ప్రాయంగలవాడయ్యే అవకాశం ఉంది. అంటే పదమూడేండ్ల పైబడినవాడని కూడా అర్థం కావచ్చు. [30]"మీరు కూడ" అంటే, అతడు తన్నుతాను శిష్యుడుగా భావించుకున్న అర్థం వస్తుంది.

[31]గ్రీకు భాషలో ప్రశ్నార్థమైన వాక్య నిర్మాణ రూపం జవాబు అనుకూలమైనదా, ప్రతికూలమైనదా అని తెలుపుతుంది. [32]యోహాను 9:31 ఎలా ఉపయోగిస్తావో జాగ్రత్త సుమండి. [33]మెస్సీయా పరిచర్యలో గుడ్డివారిని బాగుచేయడమనేది ఒక విశేషమైన లక్షణమైయున్నది (యెషయా 29:18; 35:5న 42:7; మత్తయి 11:2–6). యేసు చేసిన అద్భుతములన్నిటికంటెను గుడ్డివారికి చూపు ప్రసాదించడం ఎక్కువగా రిపోర్టుచేయబడింది (మత్తయి 9:27–31; 12:22; 20:29–34). [34]పారంపర్యంగా వచ్చింది కాక, జన్మించిన సమయంలో ఏర్పడినదిగా తెలుపుతుంది. [35]యేసు ప్రార్థనను దేవుడు ఆలకించడనడానికి బాగుచేయబడిన వ్యక్తియే సజీవమైన నిదర్శనముగా ఉన్నాడు. [36]పిల్లలు పవిత్రముగా జన్మించారని క్రొత్త నిబంధన బోధిస్తుంది (మత్తయి 18:3; 19:14). పరిసయ్యుల యొక్క తప్పు సిద్ధాంతంలో కాల్విన్ వ్యాఖ్యానకర్తలు ఏకీ భవింపవలసివస్తుంది వారికి సంకటంగానే ఉంటుంది. [37]తెలుగులో వెలివేయడమనే ఉంది. [38]"సముద్రతీరమంత విస్తీరమైన దినాన్ని గడిపాడు" అనే మా ప్రాంతంలోని భాష ప్రయోగం ఒకటి ఉంది. [39]అతని తల్లిదండ్రులుగాని, యిరుగుపొరుగు వారు కాని అతని పక్షమున నిలువలేదు, కదా! [40]తెలుగులో "దేవుని కుమారుడు" అని ఉంది, క్రింది సూచనలో "మనుష్య కుమారుడని" ఉంది. మనుష్యకుమారుడు అనేది మెస్సీయాకు సంబంధించిన పదం (దానియేలు 7:13 చూడు).

[41]గ్రీకు భాషలో ఒత్తిపలకడం పలువిధాలుగా సూచింపబడింది. ఈ సందర్భంలో, "నీవు" అనే పదాన్ని తిరిగి ప్రయోగించడం ద్వారా సూచింపబడింది. ఈ విధమైన ప్రయోగం ఈ అధ్యాయంలో పలుమార్లు ఉపయోగించబడింది. [42]యేసు ఎవరో వానికి అప్పటివరకు తెలియదు గనుక, "ప్రభువా" అనే పదం గౌరవపదంగా ఉపయోగించాడేగాని, దైవికమైన అధికారాన్ని గుర్తించి కాదు. ఆ గుర్తింపు 38వ వచనంలో వస్తుంది. [43]William Barclay, *The Gospel of John*, rev. ed., vol. 2, The Daily Study Bible Series (Philadelphia: Westminister Press, 1975), 52. [44]యేసు పూజను నిరాకరించలేదంటే, ఆయన తన దేవత్వాన్ని కాదనలేదన్నమాట (మత్తయి 4:10 చూడు). [45]ఆయన పరలోకంలోనే ఉండి మన న్యాయాధిపతిగా ఉండేవాడే, కాని మనకు రక్షకుడైయుండడానికి ఆయన ఈ లోకానికి అవతరింపవలసివచ్చింది. [46]ప్రభువుకు ఎలా లోబడాలో నీవు చెప్పగోరవచ్చు. మారుమనస్సు పొందిన విశ్వాసి బాప్తిస్మం పొందాలి (మార్కు 16:16; అపొ. 2:38). తప్పిపోయిన క్రైస్తవుడు మారుమనస్సుపొంది ప్రార్థించాలి (అపొ. 8:22; యాకోబు 5:16). [47]నీవు ఒక పెద్ద చార్టును చేసుకోవచ్చు. [48]ఈ ఉదాహరణ Rick Atchley, "A Pilgrim's Progress," sermon preached at the Southern Hills church of Christ, Abilene, Texas, 14 November 1982. [49]John Newton, "Amazing Grace," *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). (Emphasis mine.)